


# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229






ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 35 ఎడిటర్ : పొలగోని రాజేష్ ఆదివారం 27 ఏప్రిల్ -2025 పేజీలు : 8 వెల : 4-00


## మహిళా సాధికారతకు ప్రాధాన్యం,

# కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యం



భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వ ప్రాధాన్యతలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై కీలక ప్రసంగం చేశారు. తమ ప్రభుత్వానికి రైతులు, మహిళలు, యువత అత్యంత ముఖ్యమైన భాగస్వాములని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్నదే తమ లక్ష్యమని, 'తెలంగాణ రైజింగ్' పేరిట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు.

**రైతులు, యువతకు అండగా..**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి పెద్దపీట వేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, వరి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని, దీనివల్ల రైతులు లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమా ద్వారా కూడా కర్షకులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. యువత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించామని, నైపుణ్యాలు లేని యువత కోసం 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ప్రారంభించామని తెలిపారు. తాము బాధ్యతలు స్వీకరించిన తొలి ఏడాదిలోనే 60,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించామని వివరించారు.

**మహిళా సాధికారతే లక్ష్యం**

తెలంగాణ సంస్కృతిలో మహిళలకు సమానత్వం, గౌరవం ఇస్తామని సీఎం ఉద్ఘాటించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషులతో సమానంగా మహిళలు పోరాడారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి మహిళలు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో 67 లక్షల మంది సభ్యులతో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని తెలిపారు. కోటి మంది మహిళలను విజయవంతమైన వ్యాపారవేత్తలుగా, కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యాజమాన్యాన్ని మహిళలకు అప్పగించామని, ప్రీమియం రిటైల్ అవుట్‌లెట్లలో వారికి దుకాణాలు కేటాయించామని చెప్పారు. మహిళల సౌర విద్యుత్ కంపెనీల నుంచి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు డిస్కంలు ఒప్పందాలు చేసుకున్నాయని, 600 బస్సుల నిర్వహణ బాధ్యత మహిళలకే ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి ఏడాదిలోనే 4.50 లక్షల కుటుంబాలకు రూ.22,000 కోట్లు అందించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం 15 నెలల్లో రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తున్నామని కూడా తెలిపారు.

**విద్య, వైద్యం, మౌలిక వసతులపై దృష్టి**


విద్య, వైద్యం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని సీఎం స్పష్టం చేశారు. రూ.10 లక్షల వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని, సీఎం సహాయ నిధి ద్వారా ఏడాదిలో రూ.1,000 కోట్లు ఆరోగ్య సంరక్షణకు అందించామని తెలిపారు. కాలుష్య కాసారంగా మారిన 55 కిలోమీటర్ల మూసీ నదికి పునరుజ్జీవం కల్పిస్తున్నామని, భవిష్యత్తులో ఇది నగరానికే ప్రధాన ఆకర్షణగా మారుతుందని, వేల ఉద్యోగాలు సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ సహా అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు.

**సామాజిక న్యాయం, పారదర్శక పాలన**

దాదాపు వందేళ్ల తర్వాత కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం గర్వంగా ప్రకటించారు. బీసీల సాధికారత తమ ప్రభుత్వ విధానమని, దళితుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ కోటా వర్గీకరణను అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో థర్డ్ జెండర్‌ను నియమించిన తొలి ప్రభుత్వం కూడా తమదేనని, వారిని ఇతర శాఖల్లోకి కూడా తీసుకుంటామని చెప్పారు. పారదర్శక పాలన కోసం ప్రతి వారం 'ప్రజావాణి' నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, దావోస్, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో పర్యటించి రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా ప్రైవేట్ రంగంలో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు తెలంగాణ అభివృద్ధి గాథను, తమ దార్శనికతను, విజయాలను ప్రపంచానికి తెలియజేయాలని, 'తెలంగాణ రైజింగ్'కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# గులాబీమయమైన ఓరుగల్లు



వరంగల్,ఏప్రిల్26(

వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు– సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు– చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు–, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు– చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ–ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు– చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు–గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.

అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ ఆవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.






## లిక్కర్ కేసులో

# సిట్ దూకుడు

## సజ్జల శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్



విజయవాడ,ఏప్రిల్26(

మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డికి వచ్చే నెల ఆరో తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. శనివారం ఉదయం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డిని ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ కేసుపై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. విచారణలు ముగిసిన అనంతరం శ్రీధర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. కాగా.. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం వెలుగు చూసింది. ఈ స్కాంపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేపట్టింది. ఈ కేసు విషయంలో సిట్ అధికారులు వేగంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఇదే కేసులో రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ స్కాంలో ఎవరున్నా విడిచి పెట్టవద్దని ఏపీ ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. దీంతో సిట్ అధికారులు ఈ కేసు విషయంలో దూకుడు పెంచారు. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణంలో మరో కీలక వ్యక్తి సజ్జల శ్రీధర్ రెడ్డిని ని(శుక్రవారం) సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సిట్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ రోజు(శనివారం) తెల్లవారుజామున విజయవాడకు అధికారులు తరలించారు. మద్యం కుంభకోణంలో కమీషన్ల వ్యవహారంలో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు– సిట్ అధికారులు గుర్తించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం విధానం మార్పు, కమిషన్లు, లోకల్ బ్రాండ్లపై జరిగిన సమావేశాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఇదే విషయాన్ని మీడియాకు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కూడా చెప్పారు. కర్నూలులో స్పై డిస్టలరీను స్వాధీనం చేసుకుని మద్యం తయారీ చేయించారనే ఆరోపణలు సజ్జల శ్రీధర్ రెడ్డిపై ఉన్నాయి. సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్‌తో వైసీపీలోని కొంతమంది నేతల్లో ఆందోళన నెలకొంది. సిట్ కార్యాలయంలో శ్రీధర్ రెడ్టిని సిట్ అధికారులు విచారించారు. మద్యం లావాదేవీలు, కమీషన్ల వ్యవహారాలపై అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. ఈ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచి సమగ్ర విచారణ జరుపుతున్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలించి వేయాలి

### -పాల్గామ్ లో ఉగ్రమూకల దాడిలో ఆశువులు బాసిన అమరులకు ఘన నివాళి

### - కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 26 ఇటీవల కాశ్మీర్లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా ఉగ్ర మూకల దాడిలో ఆశువులు బాసిన అమరులకు నివాళులర్పిస్తూ కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ,ప్రెస్ క్లబ్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో శాంతిరాలిని శనివారం భారీగా నిర్వహించారు. కొండమల్లేపల్లి పట్టణ యువత, ప్రజలు ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి వేయాలని, పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. కాశ్మీర్లోని పహాల్గంలో అమాయకులైన టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా చంపాలని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో అనేక కులాలు మతాలు కలిసి మెలిసి అన్నదమ్ముల వలె ఉంటున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. టూరిస్టులను మతాలు తెలుసుకొని హిందువులనే టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక చౌరస్తాలో అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్ ,జితేందర్ యాదవ్, నాగార్జున రెడ్డి, మంజుల ,సరస్వతి, వెంకటేష్ ,రవికుమార్,రమేష్,భూతరాజు సైదులు, రామకృష్ణ, భరత్ ,నెల్లికంటి గోపి, శ్రీనివాస్, వింజమూరు సత్యనారాయణ,విజయ్, తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

### - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 26): షాద్ నగర్ పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొందుర్గ్,చౌదర్ గూడెం మండలాల రైతులకు సబ్సిడీ పై మంజూరైన 14 యూనిట్ల తైవాన్ పవర్ స్పియర్ పంపులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు రాజరత్న%శీ%,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కొందుర్గ్ మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,జి.బాలరాజు గౌడ్,కరుణాకర్, ఇబ్రహీం,చౌదరి గూడ మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగాఅమ్మవారి బోనాల ఉత్సవాలు

### పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 26): షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. చౌదరి గూడ మండలం వీరన్నపేట్ గ్రామంలో గంగ పుత్రుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర, బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.
నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి అమ్మవారిని కోరారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు మొగులయ్య విష్ణువర్ధన్ రెడ్డి ని, బిజెపి నాయకులు మచ్చ సుధాకర్ రావు ని, మండల అధ్యక్షులు గడ్డమిది రాజు ను సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, అనిల్ కుమార్ గౌడ్, గ్రామ బిజెపి నాయకులు, గంగ పుత్ర సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# భూ భారతితో సమస్యల పరిష్కారం

### కలెక్టర్ నారాయణరెడ్డి

కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 26) సమస్యల పరిష్కారానికి భూ భారతి కలెక్టర్ నారాయణ రెడ్డి. కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూ భారతి అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు జరుగుచున్నది, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన



ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. భూ సమస్యలు హద్దుల సమస్యలు రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన చట్టంలో జియో ట్యాగింగ్ తో, మ్యాప్ తో పాస్ పుస్తకాలను జారీ చేయనుందని వెల్లడించారు. రైతులకు దారి సమస్య ఇతర ఇబ్బందులు ఎదురు కావని స్పష్టం చేశారు. అన్ని అర్హతలు ఉండి భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూ భారతి చట్టంతో ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అర్హులందరూ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని హక్కులను పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ



సరిత, తాహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, సిఐ నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ డోలి రవీందర్ , మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్, మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబాటి ప్రభాకర్,
, నాయకులు శేఖర్ రెడ్డి, వీరమోని దేవేందర్ ముదిరాజ్, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, జగన్, లింగారం సురేష్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్, రాజు, శ్రీశైలం, శ్రీనివాస్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా చేపట్టాలి

### మండల వ్యవసాయ అధికారి రవినాథ్



యాచారం సూర్య న్యూస్ (ఏప్రిల్ 26):. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి స్పెషల్ ఆఫీసర్ రవినాథ్ అన్నారు. శనివారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో అర్హులైన వారికి ఇంద్రమ్మ ఇండ్లను సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ వార్డులో చెక్క లక్ష్మమ్మ ఇంటిదగ్గర స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ రవికుమార్ రెడ్డి సర్వే నిర్వహించారు. ఆమెకు వాస్తవానికి ఇల్లు లేదు, ఆమెకి ఇవ్వాలని అధికారులు తెలిపారు. మొదటి విడతలో సుమారు 25 నుండి 30 ఏళ్ల వరకు ఇంద్రమ్మ ఇల్లు సర్వే చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ రవికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు




# సిల్వర్ జూబ్లీ బహిరంగ సభనువిజయవంతం చేయాలి :చెవుల దశరథ



తుర్కయంజాల్ (సాయి సూర్య):వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన రాజకీయ పార్టీ లేదనన్నారు .సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు

# శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సమావేశం..

మర్రిగూడ(సాయి సూర్య): మండలంలోని శివన్నగూడెం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ నిర్మాణం, నిధుల సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. శివన్నగూడెం గ్రామంలో అపురూపంగా నిర్మాణం అవుతున్న ఈ ఆలయానికి వందల ఏండ్ల చరిత్ర కలిగినది. చుట్టు పక్క గ్రామాలకు సైతం ఈ ఆలయం ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయంగా కోరిన కోరికలు, జీవితంలో అభయం ఇచ్చే కోట్ల గూడెం ఆంజనేయ స్వామి ఆలయం చాలా ఏండ్ల నుండి నిర్మాణానికి నోచుకోలేదు. కొంతమంది శివన్నగూడ గ్రామానికి చెందిన పెద్దల నిర్ణయం మేరకు మరియు దేవాదాయ శాఖ వారి సహకారంతో నేడు ఆలయం రూపుదిద్దుకుంది. శివన్నగూడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కి అతి చేరువలో ఉన్న ఈ ఆలయం, భవిష్యత్తులో టూరిస్టులకు అభయంగా నిలువనుంది. ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి 50 లక్షల వరకు నిర్మాణం జరిగింది. పూర్తి నిర్మాణానికి కావాల్సిన నిధుల కోసం సేకరించే కార్యాచరణని ఆలయ ప్రాంగణంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మిడిమాలపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మారేపెల్లి గిరిధారచార్యులు, కో కన్వీనర్స్ దాసరి గోపాల్, మాకం చెన్న కేశవులు, మంచికంటి రాజు కమిటీ సభ్యులు మిడిమాలపు యాదగిరి రెడ్డి, మాకం గంగాధర్ నేత, మరియు గ్రామ పెద్దలు వంగాల రవీందర్ రెడ్డి, సంకబుడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ కార్యక్రమంకు విశేష స్పందన..

### - గ్రీవెన్స్ కార్యక్రమమునకు 49 వినతి పత్రాలు

(అల్లూరి జిల్లా/అరకు ) : స్థానిక నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ శ్రీ దొన్నుదొర ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమమునకు విశేష స్పందన లభించిందని సివేరి,దొన్ను దొర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా సి.సి రోడ్డు, మంచినీరు సౌకర్యాల కొరకు వినతి పత్రాలు రావడం జరిగిందనీ ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తూ సంబంధిత అధికారులతో చారవాణి ద్వారా మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ప్రజల సమస్యలను పరిష్కరించ విధంగా చూడాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజల పనులు చేయాలని అధికారులకి సూచించారు. అనంతరం అరకు వేలి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు లతో సమావేశం ఏర్పాటు చేసుకొని పార్టీ పరిస్థితులు బలోపేతం కార్యకర్తల భరోసా, పార్టీ కమిటీ లను త్వరగా పూర్తి చేసి అందజేయాలని మరియు అధికారులు,నాయకులు, కార్యకర్తలు సమన్వయ చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని నాయకులు కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుడుం సుబ్బారావు,కిల్లో బలరాం, మాజీ సర్పంచ్ మహదేవ్ నాయుడు,సామాల బాబుజి,జగదీష్,సమర్ది లైచొన్, శతక బొంజో, సోమేలి లక్ష్మయ్య కొర్ర నర్సింగ్ రావు, పాడి సుమన్,సుబ్బారావు,భీమన్న,బలరాం,భగత్,భుద్రయ తదితరులు పాల్గొన్నారు.

# చేగుర్ హనుమాన్ దేవాలయానికి విరాళం

### -చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి రూ" 27లక్షల విరాళం

### -అభినందించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు గ్రామస్థులు



(నందిగామ సూర్య న్యూస్ 26) నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి రియల్ ఎస్టేట్ వ్యాపార వేత చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి 27 లక్షల భారీ విరాళాన్ని చెక్ ద్వారా గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హనుమంతుని జీవితమే మానవాళికి ఆదర్శమని.. హనుమంతుని దేవాలయం నిర్మాణమవుతున్న మందిరమే స్వాభిమాన సంకేతమని సర్వోత్తం రెడ్డి పేర్కొన్నారు. దేవలయానికి నిధి సమర్పణలో భాగంగా చేగూర్ గ్రామ ప్రజలకు స్వయంగా చెక్ అందజేయడం జరిగిందని వివరించారు. హనుమాన్ దేవాలయ నిర్మాణానికి సమర్పణ చేసే.. అదృష్టం నాకు రావడం పూర్వజన్మ సుకృతమేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంజం గౌడ్, రాజు గౌడ్,మంకల శ్రీశైలం, ఆవుల శివ,పబ్బే నరేందర్, ఎల్లికట్టె కృష్ణయ్య , నిరంజన్ గౌడ్,భాస్కర్ గౌడ్,అన్నారం నర్సింహా,పబ్బే రవితేజ, వెంకట్ చారి,నరేష్,ప్రణవ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో వరంగల్ లక్షలాదిగా తరలి వెళ్దాం

### -రాజ తోత్సవ సభను విజయవంతం చేద్దాం

### -బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు -కొండాపురం శ్రీశైలం



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 26):. నేడు వరంగల్ కు లక్షలాదిగా బిఆర్ యస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నంది వనపర్తి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండపురం శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, కేవలం 16 మాసాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు భరించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల పల్లెలకు సాగునీరు, తాగునీరు, ఇచ్చిన ఘనత కెసిఆర్ దేనని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసిన నాయకుడు కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చలేక ప్రజలను అబద్దాలతో కాలం గడుపుతుందని ఆయన ఎద్దేవ చేశారు. ఊరికో బస్సు, లక్షలాదిమంది వరంగల్ సభకు తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.



# గుండెపోటుతో పుల్కల్ మండల కేంద్రంలో.జుమ్మా మసీద్ ఇమామ్ మహమ్మద్ మన్సూర్ మృతి

### ఆయన మృతి పట్ల పుల్కల్ ముస్లిం మైనార్టీలు తీవ్ర దిగ్భందిని వ్యక్తం చేశారు..

పుల్కల్ (ప్రాంతీయ ప్రతినిధి)
పుల్కల్ మండల కేంద్రంలో గత ఆరున్నర సంవత్సరాల నుండి జుమా మసీదులో విధులు నిర్వహించిన బీహార్ రాష్ట్రానికి చెందిన మొహమ్మద్ మన్సూర్ గత 7 సంవత్సరాల నుండి ఇట్టి మసీదులో అనునిత్యం తమ విధులు నిర్వహించడ మే కాకుండా అనునిత్యం ప్రతిరోజు ఐదు పూటల నమాజు చేసేవారని పుల్కల్ మొహమ్మద్ యూత్ సభ్యులు తెలిపారు. ఇలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం తమకు ఎంతో తీవ్ర బాధాకరమని వారు తెలిపారు అంతేకాకుండా విద్యను బోధించి ప్రతి వ్యక్తిని ఉన్నత స్థాయికి ఎదిగేలా చేసిన ఘనత అతనికి దక్కిందని మైనార్టీ సభ్యులు తెలిపారు. ఇలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం తమకు ఎంతో బాధాకరంగా ఉందని వారు కన్నీరు మున్నీరయ్యారు. ఆయన భౌతికకాశాన్ని వారి సొంత రాష్ట్రం అయినా బీహార్ రాష్ట్రంలో నివసిస్తున్న సభ్యులకు వారి భౌతికాశాన్ని ప్రత్యేకంగా అంబులెన్స్ ద్వారా మైనార్టీ సోదరులు అందరూ కలిసి వారికి తోచిన విదంగా డబ్బులు వేసుకొని వారి భౌతికాశాన్ని తన స్వగ్రామానికి పంపించారు. ఇలాంటి మంచి వ్యక్తి చనిపోవడం తమకు ఎంతో బాధాకరంగా ఉందని పలువురు మైనార్టీ సోదరులు కన్నీరు పెట్టుకున్నారు. సుమారు 1800 కిలోమీటర్ల దూరంలో ఉన్న విహార్ కు పంపించాలంటే సుమారు 70 వేల ఖర్చు రావడంతో గ్రామ పెద్దలు అందరూ తలా ఒక చేయి వేసి తమ వంతు సహాయం చేయడం తమకు ఎంతో అభినందనీయమని పుల్కల్ మైనార్టీ యువజన సంఘ నాయకులు అన్నారు.



# ఇ.వి.ఎం.గోదాం తనిఖీ చేసిన కలెక్టర్




విజయనగరం:
ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచే నెల్లిమర్లలోని ఇ.వి.ఎం.గోదాంను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ శనివారం తనిఖీ చేశారు. ఇ.వి.ఎం.ల గోదాము షట్టర్లకుకు వేసిన సీలును, ఇ.వి.ఎం.ల భద్రత కోసం ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఇ.వి.ఎం.ల భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, తహశీల్దార్ సుదర్శనరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న.....

## భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

(నారాయణ ఖేడ్ ౽
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,భారత్ సమ్మిట్ ఒక అంతర్జాతీయ వేదిక ఇందులో 100కి పైగా దేశాల నుండి 450 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అహింస,సత్యం, న్యాయం, ప్రజాసమ్య%శీ% వంటి కాంగ్రెస్ సిద్ధాంతాలపై దృష్టి సారించి,ప్రపంచ సమస్యల పై ఈ వేదిక చర్చలు,జరుగుతున్నాయి,కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచానికి భరత్ నాయకత్వం వహించేల ఈ సమ్మిట్ రూపొందించబడింది ఇందులో సమాచార వాస్తవాలు యువత రాజకీయాల్లో పాత్ర నూతన ప్రపంచ కూటములు వాతావరణ న్యాయం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.తెలంగాణ ప్రభుత్వం తన అభివృద్ధిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి చాటి చెప్పనుంది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# నేటి నుండి అల్గోల్ గ్రామం లో యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ప్రదర్శనలు

(జహీరాబాద్
జహీరాబాద్ నియోజకవర్గంలో అల్గోల్ గ్రామంలో ఆదివారం నుండి యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ప్రారంభించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ను యేసుక్రీస్తు దైవ సేవకులు రెవరెండ్ సుకుమార్ జిల్లా అధికారి చేత రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించడం జరుగుతుంది...ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్థులు యువత యువకులు యేసుక్రీస్తు అభిమానులు భారీ సంఖ్య లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# వేద విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

### - ఉగ్రదాడిని ఖండించిన మహామండలేశ్వర్

(ఝరాసంగం:
జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మహామండలేశ్వర పీఠం, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శనివారం సాయంత్రం దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ఆవరణలో దాడిలో అమరులైన వారికి నివాళిగా వేద పాఠశాల విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.దాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, రాచయ్య స్వామి, నందిని శ్రీ మాత, శ్రీపాద స్వామి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు




# పహల్గాం తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### -పాకిస్తాన్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

### -ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి శిల్పావెంచర్ వాసుల అశ్రునివాళి

(సంగారెడ్డి
పహల్గాంలో అమాయకులను పొట్టన పెట్టుకున్న తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని శిల్పవెంచర్ కాలనీ వాసులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శిల్పా వెంచర్ లో గల హనుమాన్ దేవాలయం వద్ద కాలనీవాసులందరూ కలిసి పహల్గాం దాడిలో మృతి చెందిన వారికి అశ్రునివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రదాడి పట్ల తమ నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్రం శాంతి మంత్రం వీడి పాకిస్థాన్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు రవికొండలు, శ్రీనివాస్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడిపై యాకుత్‌పురాలో ర్యాలీ

(హైదరాబాద్, యాకుత్‌పురా
కాశ్మీర్ పవిత్ర భూమిపై జరిగిన ఉగ్రదాడి దేశ ప్రజల గుండెలను కలచి వేసింది. వీరమరణం పొందిన జవాన్ల రక్తానికి ప్రతీకారం కోరుతూ, న్యాయం కోసం హైదరాబాద్ యాకుత్‌పురాలో గొప్ప నిరసన ర్యాలీ నిర్వహించబడింది.ప్రజలు చేతిలో వెలిగించే కొవ్వొత్తులు, పోస్టర్లు పట్టుకుని వీధుల్లోకి వచ్చారు ౧ పోస్టర్లపై ఇండియన్ ఆర్మీ %-% మేము న్యాయం కోరుతున్నాము".పాకిస్తాన్‌కు కఠిన ప్రతిస్పందన ఇవ్వండి"లష్కరే తోయిబా ముర్దాబాద్" ఉగ్రవాదానికి మతం లేదు"ఇది మాటల నిరసన మాత్రమే కాదు, ఇది అన్యాయానికి వ్యతిరేకంగా ఒక భావోద్వేగం, వీరమరణం పొందిన వారి రక్త గౌరవాన్ని కాపాడే ప్రతిజ్ఞ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో టెలంగానా రిపోర్టర్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ చైర్మన్ మరియు వేకప్ టెలంగానా ఇంగ్లీష్ పత్రిక ఎడిటర్ అడ్వకేట్ మీర్ కుర్రం అలీ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూఉగ్రవాదానికి ప్రత్యుత్తరం మాటలతో కాదు, చర్యలతో ఇవ్వాలి. వీరమరణం పొందిన వారి రక్తం వృథా కావించమని అన్నారు.ర్యాలీలో యువకులు, వృద్ధులు, పిల్లలు కూడా పాల్గొన్నారు. నినాదాలు మారుమోగాయి:
పోలీసులు కూడా భద్రత కోసం హాజరయ్యారు, అయితే ర్యాలీ పూర్తిగా శాంతియుతంగా కానీ గంభీరంగా ముందుకు సాగింది. రాత్రి యాకుత్‌పురా వీధుల్లో కేవలం కొవ్వొత్తుల వెలుగు కాదు, ప్రతి కంటిలో వీరమరణం పొందిన వారి బాధ, న్యాయం కోసం స్పష్టంగా కనిపించింది.




## చాల్కిలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు పరిశీలించిన అధికారులు

న్యాల్కల్)
న్యాలకల్ మండల పరిధిలోని చాల్కి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల జాగ పరిశీలన చేయడం జరిగినది.ఇందులో అధికారులు స్పెషల్ ఆఫీసర్ అవినాష్ వర్మ,, గ్రామ వ్యవసాయ అధికారి సాయి కిరణ్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ రవికుమార్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్ను పటేల్ ,మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ న్యాల్ కల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేష్ , రాజప్ప ,రియాజుద్దీన్ ఉపాధ్యక్షులు దత్తు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, ఖయ్యూం, సిహెచ్ అంజన్న, అఖిల్ ఇర్ఫాన్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ఇందిరమ్మ కమిటీ ఇందులో పాల్గొనడం జరిగింది.



# పహల్గమ్ ఉగ్రవాదుల దాడి పై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో ఉగ్రవాద భూతం బొమ్మ దగ్ధం

### -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

(సంగారెడ్డి
ఫహల్గామ్ లో పర్యాటకుల పై దాడి చేసి అత్యంత కిరాతకంగా హతమార్చిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, చనిపోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు.పహల్గమ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాద భూతం బొమ్మ దగ్ధం చేయడం జరిగింది..ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతాన్ని మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిందని, నిత్యం వేలాదిమంది పర్యాటకులు సందర్శిస్తారని అన్నారు.. ప్రశాంతమైన ప్రాంతాన్ని ఉగ్రవాదుల దాడితో హింసాత్మకంగా మారిందని ఉన్నారు, అతికిరాతకంగా ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడి చేసి 28 మంది పోట్టన పెట్టుకున్నారని, ఇది దుర్మార్గమని పెరికి పందుల చర్యని అన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఇది ప్రజాస్వామ్యం మీద దాడి అని అన్నారు. ఇక్కడి ప్రజలు కేవలం పర్యాటకరంగం మీదనే ఆధారపడి జీవనోపాధి సాగిస్తూ ఉంటారని అన్నారు. టెర్రరిస్టులు అతికిరాతకంగా కాల్పులు జరిపి అమాయకపు పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత దారుణమని అన్నారు. ఈ చర్యవల్ల పర్యాటకుల మరియు ఆ ప్రాంత ప్రజల మనోధైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, భద్రతా వైఫల్యాలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు.. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు..సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు కేంద్రం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మల్లేశం, అతిమేల మాణిక్, జి సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు ఎం యాదగిరి, రేవంత్, కృష్ణ, జిల్లా నాయకులు అశోక్, శివ, మల్లేష్, శ్రీనివాస్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలకు దీటుగా సర్కారు బడి

### -సర్కారు బడిని బలోపేతం చేద్దాం

### -జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం 'బడిబాట' కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అనుసరించి పోతిరెడ్డిపల్లి గ్రామంలో ర్యాలీ తీస్తూ ఉపాధ్యాయులు మైక్ లో మాట్లాడుతూ...."సర్కారు బడి పట్ల విశ్వాసం చూపండి-సంపూర్ణ వ్యక్తిత్వంతో విశ్వానికి ఎదగండి", "అన్ని విషయాల అన్ని రంగాల అభివృద్ధే మా బడిలో గమ్యం-అంతులేని ప్రతిభ లో పిల్లలు చేస్తారు రమ్యం","చదువు కొనడానికి కాదు-చదువుకోవడానికి అని చూపండి","ఆంగ్లంలో మాట్లాడి అమ్మను మరవడం కాదు గొప్ప-అమ్మ భాష,ఆంగ్ల భాష,సంస్కారం సదాచారం ఉంటేనే కదా చమ్మ","మీ పిల్లల బాధ్యత మాకు ఇవ్వండి-మా పిల్లల కన్నా గొప్పగా చూస్తామండి","ఎదిగిన వారంతా చదివింది సర్కారు బడిలో-ఎందుకు ఆలస్యం చేర్చడానికి ఈ ఒడిలో" అంటూ గ్రామ ప్రజలకు తెలుపుతూ మాట్లాడారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...బడిబాటలో భాగంగా ప్రైవేట్ పాఠశాలకు దీటుగా సర్కారు బడిని బలోపేతం చేయాలని అన్నాడు.సర్కారు బడిలో ఉన్న సౌకర్యాలను వివరించాడు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషన్,ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు



# మే 20 నాడు జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

(నారాయణ ఖేడ్ ~

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని ఈనెల మే 20 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నారాయణఖేడ్ కార్యాలయం లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి జి సాయిల్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలో వచ్చి తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు బడా కార్పొరేటు పెట్టుబడుదారులకు అనుకూలంగా ప్రభుత్వం నడుస్తుందని అన్నారు వంద సంవత్సరాల కాలంలో సాధించుకున్న 29 కార్మిక చట్టం రద్దుచేసి లేబర్ కోడ్లను ముందుకు తేవడం అనేది సరైంది కాదన్నారు ఐదు సంవత్సరాల నుండి కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్లను అమలు చేయడంలో 5 సంవత్సరాల ఆలస్యమైన ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మికుల పొట్ట కొట్టే విధంగా చూస్తుందని అన్నారు సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి సామాన్యులపై భారాలు




మోపి కార్పొరేట్ గుప్త సంస్థలకు పెట్టుబడుదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించింది ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్యారక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలు విచక్షణ రహితంగా అమలు చేస్తుంది కావున బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నెట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర అసోసియేషన్లు మే 20 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె చేపడుతున్నాయి వాటిలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగో లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ కేంద్రంలో ప్రభుత్వం గద్దె దింపే విధంగా మా ఎత్తుగడ ఉంటదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. నారాయణఖేడ్ సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఏసు సిద్ధమ్మ శకుంతల తదితరులు ఉన్నారు.

# రాజు వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

## బిబీ ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీని పొంది అధిక లాభాలు పొందండి

## ,బి చౌటాకుర్ ఎంపీడీవో కే శంకర్ తెలిపారు




పుల్కల్ (ప్రాంతీయ ప్రతినిధి)

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ పథకాన్ని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకొని తమ దరఖాస్తు ఫారాలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని వారు అన్నారు అంతేకాకుండా కొందరు లబ్ధిదారులు మీ సేవలో అప్లై చేసి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రెండు సెట్లు చెప్పవలసిన అవసరం ఉన్నప్పటికీ కేవలం ఒక్క చెట్టు మాత్రమే అప్పజెప్పడం సరికాదు అన్నారు ఇకముందు కూడా ఏ వ్యక్తి అయినా తాము మీ సేవలో అప్లై చేసుకున్న ప్రతి ఒక్క రెండు కాపీలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఆయన అన్నారు ఇట్టి పథకానికి కేవలం సమయం దగ్గర పడుతుండడంతో సోమవారం నాటికి ఈ ప్రక్రియ ముగిస్తుందని ఆయన తెలిపారు కావున లబ్ధిదారులు తమ కుల ఆదాయం తో పాటు తమకు కావలసిన సంక్షేమ పథకాల గురించి అందులో పొంద పరిచాలని ఆయన అన్నారు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని వారన్నారు కావున ఇలాంటి అవకాశాన్ని ఏ ఒక్కరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం చేపట్టిన రాజు యువ కిరణాల పథకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రతి ఒక్కరూ ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఆయన అన్నారు

# చేర్యాలలో సిపిఐ,కాంగ్రెస్ నాయకులకు వికలాంగుల వినతి

చేర్యాల,ఏప్రిల్27(

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో వికలాంగులకు సామూహిక భవనం నిర్మించాలని ఇటీవలె జనగామ ఎమ్మెల్యే కు అలాగే సిద్దిపేట జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అదే విషయంపై చేర్యాల,కొమురవెల్లి మద్దూరు,దూల్మిట్ట మండలాలలోని వికలాంగులు ఏకమై శనివారం చేర్యాలలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి అందె అశోక్ ను అలాగే కాంగ్రెస్ చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము నర్సింగరావు ను కలిసి వికలాంగులకు చేర్యాలలో సామూహిక భవనం నిర్మించేంతవరకు పూర్తి మద్దతు తెలుపమని



అలాగే సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగ వేదిక సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు పర్వతం మల్లయ్య,జిల్లా అధ్యక్షుడు ఆరగొండ మల్లేశం ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,వి హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ సీనియర్ నాయకుడు మోటం గణేష్,ఎన్ పి ఆర్ డి సిద్దిపేట



జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,ఎన్ పి ఆర్ డి ఇండియా చేర్యాల మండలం మహిళా అధ్యక్షురాలు మేకల అండాలు,చేర్యాల మండల అధ్యక్షుడు సింగారపు యాదగిరి, తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సభ్యుడు ఏ మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ప్రదర్శనలు



(మనూరు

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో శుక్రవారం యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ప్రారంభం సందర్భంగా యేసుక్రీస్తు దైవ సేవకులు పాస్టర్ రాజారత్నం మరియు శ్రీనివాస్ సమక్షంలో చర్చి వద్దా నుండి యేసుక్రీస్తు వాసులు చిన్న పెద్ద తేడా ప్రతి ఒక్కరు పాల్గొని జెండా తో ఆటపాటలతో యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం వరకు బయలుదేరారు. అనంతరం యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం యేసుక్రీస్తు దైవ సేవకులు పాస్టర్ రాజారత్నం మరియు శ్రీనివాస్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించారు. అనంతరం యేసుక్రీస్తు దైవ సేవకులు పాస్టర్ రాజారత్నం మరియు శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ రేణుక పందరి,మాజీ ఎంపీటీసీ రాములు, ఉపసర్పంచ్ మమత సునీల్, రామ్ రెడ్డి, సంగారెడ్డి, రాములు గ్రామ పెద్దలకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్థులు యువత యువకులు యేసుక్రీస్తు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక రంగంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు

## పారిశ్రామిక వృద్ధికి ప్రతీ నియోజకవర్గానికి ఎంఎస్ఎంఈ పార్కు - భోగాపురం ఎయిర్ పోర్ట్ ద్వారా సేవారంగం విస్తృతి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

– ఎస్.కోట :

జిల్లాలో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) ని పెంచే విధంగా, 15 శాతం వృద్ధిరేటు సాధించేందుకు అనుగుణంగా గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. వినూత్నంగా, విభిన్నంగా ఆలోచించి ఈ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ప్రణాళికలను పటిష్టంగా అమలుచేసి, లక్ష్యాలను సాధించడం ద్వారా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలాఖరులోగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

నియోజకవర్గ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని ఎస్. కోటలో శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లా జిడిపి పెంచేవిధంగా ప్రణాళికలను రూపొందించాలని కోరారు. మన జిల్లా పరిస్థితులను బట్టి ప్రాథమిక రంగంలోనే ఎక్కువ అభివృద్ధిని సాధించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమి జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాలు వరకు అందుబాటులో ఉందని, కానీ ప్రస్తుతం లక్షా,80 వేల ఎకరాలు మాత్రమే సాగు అవుతోందని, మిగిలిన భూమిని దశలవారీగా సాగులోకి తీసుకురావాలని సూచించారు. వివిధ రకాల పంటలు, అంతర్ పంటలను సాగు చేయాలని చెప్పారు. ఉద్యాన, వాణిజ్య పంటల సాగును విస్తరించడం, ఉత్పత్తిని, ఉత్పాధకతను, నాణ్యతను పెంచడం పై దృష్టి సారించాలని సూచించారు. రబీలో సాగును పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. గుడ్లు, పాలు, మాంసం ఉత్పత్తిని ఎగుమతి చేసే స్థాయికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో ప్రతి మండలంలో ఒక పౌల్ట్రీ ఫారాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, మాంసం, గుడ్ల ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలో సగటున రోజుకి 6 లక్షల లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతుండగా, వినియోగం మాత్రం 10 లక్షల లీటర్లు వరకు ఉందన్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు పశు సంపద పెరుగుదలకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న చెరువుల్లో చేపల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చేందుకు ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సేవా రంగంలో అభివృద్ధికి కూడా జిల్లాలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, భోగాపురం విమానాశ్రయం ఏర్పాటైతే ఈ రంగం ఊపందుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి భౌగోళిక పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా గ్రామ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయి అధికారులంతా వినూత్నంగా ఆలోచించి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ కోరారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ ముందుగా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ లో భాగంగా ముఖ్యమంత్రి రూపొందించిన పది సూత్రాలను వివరించారు. జీడీపీ, జీవిఏలను లెక్కించే విధానాన్ని, మూడు ప్రధాన రంగాల గురించి తెలిపారు. మండల వారీగా జిడిపి, జీవిఏ లు , 2029, 2047 నాటికి సాధించాల్సిన లక్ష్యాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వి.టి.రామారావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వై వి రమణ, ఉద్యానశాఖ డిడి ఏవిఎస్వి జమదగ్ని, ఏపీఎంఐపి పిడి పిఎన్వి లక్ష్మీ నారాయణ, ప్రకృతి వ్యవసాయం డిపిఎం ఆనందరావు మాట్లాడుతూ తమ శాఖా పరమైన అంశాలను, సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మురళి, ఆర్డీవో డి.కీర్తి, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏఓలు, ఈవోపిఆర్డీలు, వైద్యులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను కలెక్టర్ తిలకించి, రైతులకు నవధాన్యాల కిట్లను అందజేసి అభినందించారు.

# దామర్ గిద్ధ అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

నాగలి గిద్ద)



నాగల్ గిద్ధ మండల పరిధిలోగల శేరి దామర్ గిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ పుణ్యవతి, నిర్మల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులు గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఆట పాటలు మరియు చదువు నేర్చుకొని పై చదువుల కొరకు కొంత మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలకు పంపడం జరిగిందని అంగన్వాడి టీచర్ పుణ్యవతి, నిర్మల తెలిపారు. అనంతరం విద్యార్థులు పాటలు పాడి, ఆటలు ఆడటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,బాలబాలికలు,బాలింతలు,గర్భిణులు,అయమ్మలగు శోభమ్మ,ద్రోపతి తదితరులు పాల్గొనడం జరిగింది

# జూన్ 12 కంటే ముందే ఏకరూప దుస్తులు పాఠశాలకు చేరాలి

## సెక్టోరియల్ అధికారి వెంకటేశం

(సదాశివ పేట



సదాశివపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన యూనిఫాం బట్టలను శనివారం గ్రామ సమైక్య సంఘాలకు అందజేయడం జరిగిందని..జూన్ 12 కంటే ముందుగానే యూనిఫామ్స్ పాఠశాలకు కచ్చితంగా చేరాలని జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం ఆదేశించడం జరిగింది...యూనిఫామ్ దుస్తులను నాణ్యతతో కుట్టాలని ఆదేశించడం జరిగింది. పాఠశాల అభివృద్ధిలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది..,అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వెంకటేశం, మండల విద్యాధికారి ఎన్ .శంకర్ , ఎ.పి.యం . నర్సింలు,మండల సమైక్య అధికారులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మండలంలోని ప్రభుత్వ భూమిని కాపాడాలి...

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

(పటాన్ చేరు



అమీన్పూర్ మండలంలోని ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అమీన్పూర్ మండలం పరిధిలోని 993 సర్వే నెంబర్ ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములలో , కేవలం ప్రభుత్వ అవసరాలకు నిమిత్తం మాత్రమే వాడుకుంటారని, అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ భూముల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట స్థానిక ఆర్డిఓ రవీందర్ రెడ్డి, తాహసిల్దార్ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అలెర్ట్

## - జిల్లాలో ఉన్న పాకిస్థానీ జాతీయులు ఈ నెల 27 లోగా స్వదేశానికి వెళ్లాలి

## -సాధారణ వీసాపై వొచ్చిన వారు 27 లోగా, వైద్య వీసా పై వొచ్చిన వారు 29 లోగా తిరిగి వెళ్లాలి- కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

ం:కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ పై అనేక ఆంక్షలు విధించిన నేపథ్యంలో భాగంగా దేశంలో ఉన్న పాకిస్థానీ లు ఏప్రియల్ నెలాఖరుకల్లా తిరిగి పంపించేయాలని నిర్ణయిం కేంద్ర ప్రభుత్వం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలియచేసారు. కేంద్ర ప్రభుత్వ హోం శాఖ జారీ చేసిన ఉత్తర్వుల అమలు చేయాడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు విజయనగరం జిల్లా పరిధిలో ఉన్న పాకిస్థానీలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థానీలకు ఇచ్చిన వీసాలను రద్దు చేసిన నేపథ్యంలో సాధారణ వీసాలపై వచ్చిన పాకిస్థానీలు ఏప్రియల్ 27 కల్లా, వైద్య వీసాలపై వచ్చినవారు ఏప్రియల్ 29 కల్లా దేశం విడిచి వెళ్లాలని స్పష్టం చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30 తర్వాత అట్టారీ సరిహద్దును మూసివేస్తున్న దృష్ట్యా జిల్లాలో పాకిస్థాన్ వీసాపై వొచ్చిన వారిని గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ తెలియ చేశారు